03-12-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు కలియుగం యొక్క రాత్రి పూర్తవుతుంది, నవయుగాన్ని తయారుచేయడానికి తండ్రి వచ్చారు, అందుకే మీరు మేల్కొండి, తండ్రి స్మృతితో మీ వికర్మలను వినాశనం చేసుకోండి"

ప్రశ్న:- ఏ పిల్లల బుద్ధి అయితే సతోప్రధానముగా అవుతూ ఉంటుందో, వారి గుర్తులేమిటి?

జవాబు:- వారికి ఇతరులను తమ సమానముగా తయారుచేసే ఆలోచనలు వస్తూ ఉంటాయి. వారు స్వకళ్యాణం మరియు ఇతరుల కళ్యాణం చేయడానికి యుక్తులను రచిస్తూ ఉంటారు. రాత్రింబవళ్ళు సేవలో నిమగ్నమై ఉంటారు.

ప్రశ్న:- పిల్లలైన మీకు ఏ అతి పెద్ద కార్య వ్యవహారము లభించింది?

జవాబు:- మొత్తం ప్రపంచానికి తండ్రి పరిచయాన్ని ఇచ్చే కార్య వ్యవహారము చాలా పెద్దది. ఏ ఆత్మ, తండ్రి పరిచయం లేకుండా మిగిలిపోకూడదు. రాత్రింబవళ్ళు, ఎవరికైనా ఎలా అర్థం చేయించాలి, శంఖ ధ్వని ఎలా చేయాలి అని చింతన నడుస్తూ ఉండాలి.

గీతము:- మేల్కొండి ప్రేయసులారా, మేల్కొండి...(జాగ్ సజనియా జాగ్...)

ఓంశాంతి. ఇలా ఎవరు మేల్కొలిపారు? ప్రేయసి అని అనేవారు ఎవరు? అనంతమైన తండ్రి ఒక్కరే, వారి యథార్థమైన పేరు శివ అని పిల్లలు అర్థం చేసుకున్నారు. మిగిలిన అనేక పేర్లు ఏవైతే పెట్టారో, అవన్నీ భక్తి మార్గానికి సంబంధించినవి. యథార్థమైన పేరు శివ ఒక్కటే. జయంతిని కూడా జరుపుతారు, అది పరమాత్మ జయంతి అయినట్లు. నిరాకార శివ జయంతి అని పాడుతారు కూడా. ఆత్మకు ఎప్పుడైతే శరీరం లభిస్తుందో, అప్పుడు ఆ శరీరానికి పేరు ఉంటుంది మరియు శివ అన్నది అయితే ఆత్మ పేరే. వారిని పరమ ఆత్మ అని అంటారు. ఆత్మయొక్క పేరు ఏమిటి? శివ అని అంటూ ఉంటారు. శివ జయంతి అని అంటూ ఉంటారు కూడా. ఆత్మ యొక్క జయంతి అని అనరు. గీతా భగవంతుడు నిరాకారుడైన శివ - శ్రీకృష్ణుడు అన్నది శరీరం యొక్క పేరు, వారు దేహధారి కదా. శివబాబాయే వచ్చి ప్రేయసులను మేల్కొలుపుతారు మరియు తమ పరిచయాన్ని కూడా ఇస్తారు. నేను కొత్త ప్రపంచాన్ని తయారుచేయడానికి వచ్చాను, ఇప్పుడు నన్నొక్కరినే స్మృతి చేయండి, మాయపై విజయాన్ని పొందాలి. బాబాను పతిత-పావనుడని కూడా అంటారు. దేవతలు, ఎవరైతే పావనంగా ఉండేవారో, ఇప్పుడు పతితంగా అయ్యారు, అందుకే అందరూ, ఓ పతిత-పావనా రండి, వచ్చి మమ్మల్ని ముక్తులుగా చేయండి అని పిలుస్తారు. దేని నుండి? మాయ రావణుడి నుండి లేక సైతాను నుండి. ఇప్పుడు వెళ్ళాలి అని మనుష్యులకు అర్థం కాదు. నవయుగము, సత్యయుగము ఇక వచ్చేసినట్లే. పాటలో కూడా నవయుగం అని అంటారు, అది పవిత్ర ప్రపంచము. తండ్రి పతితుల నుండి పావనంగా తయారుచేసేందుకే వస్తారు. కొత్త ప్రపంచాన్ని కొత్త యుగము లేక సత్యయుగము అని అంటారు. ఇది కలియుగము, పాత ప్రపంచము. కుంభకర్ణుని నిద్రలో అందరూ నిద్రించి ఉన్నారు, బాబా వచ్చి వారిని మేలుకొలుపుతారు. మాయ అజ్ఞాన అంధకారం అనే రాత్రిలో అందరిని నిదురింపజేసింది. ఇప్పుడు తండ్రి అంటారు, పిల్లలూ, కుంభకర్ణుని నిద్ర నుండి మేల్కొండి. ఇప్పుడిది పాత ప్రపంచం యొక్క అంతిమము, మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది. ఇప్పుడు రాత్రి పూర్తవుతుంది, పగలు రానున్నది, అందుకే మీరు మేల్కొండి. బాబా వచ్చి ఉన్నారని మీరు అర్థం చేసుకున్నారు. మనం కూడా ఘోర అంధకారంలో నిద్రిస్తూ ఉండేవారము, ఇప్పుడు బాబా రాత్రిని పగలుగా చేయడానికి వచ్చారు. బాబా అంటారు, నేను మీ కోసం పగలును అనగా నవయుగాన్ని తయారుచేయడానికి వచ్చాను. ఇప్పుడు నన్ను స్మృతి చేసినట్లయితే మీ వికర్మలు వినాశనమవుతాయి ఎందుకంటే ఈ సమయంలో అందరూ పతితంగా ఉన్నారు. మమ్మల్ని ఈ రావణుడి నుండి విముక్తులుగా చేయండి అని అందరూ అంటారు. సైతాను రాజ్యం ఎప్పటి నుండి మొదలవుతుంది అన్నది ఎవరూ అర్థం చేసుకోరు. తండ్రి వచ్చి రావణుడి పంజా నుండి విడిపిస్తారు, ఎలా? ఎప్పుడైతే తండ్రే వస్తారో, వచ్చి వినిపిస్తారో, అప్పుడిక అనుభవంతో మనం ఎవరికైనా అర్థం చేయించగలము. అందరూ కిందకు దిగుతూ-దిగుతూ పతితంగా అవ్వాల్సిందే, పతిత-పావనుడినైన నేను సంగమములోనే రావాల్సి ఉంటుంది. ప్రపంచములోని మనుష్యులైతే ఘోర అంధకారంలో ఉన్నారు. కలియుగం యొక్క ఆయువు లక్షల సంవత్సరాలు ఉందని భావిస్తారు ఎందుకంటే శాస్త్రాలలో తల్లక్రిందులుగా రాసేసారు. ఇప్పుడు దైవీ యుగం యొక్క స్థాపన జరగనున్నది. నరకాన్ని స్వర్గంగా తయారుచేసేవారు తండ్రి మాత్రమే. తండ్రి ఏమీ నరకాన్ని రచించరు. బాబా మనల్ని

చదివిస్తున్నారని పిల్లలకు ఇప్పుడు పక్కా నిశ్చయముంది. చాలాకాలం నుండి చదివిస్తూ ఉన్నారు.

ఇప్పుడు త్రిమూర్తి శివ జయంతి రానున్నది. శివ జయంతియే గీతా జయంతి అని రాయాలి. ఎప్పుడైతే శ్రీకృష్ణ జయంతిని జరుపుకుంటారో, అప్పుడు గీతా జయంతిని జరపరు. శ్రీకృష్ణుడైతే చిన్న పిల్లవాడు, ఎప్పుడైతే వారు పెద్దవారవుతారో, అప్పుడు గీతను వినిపించగలరు. త్రిమూర్తి శివ జయంతి అంటేనే గీతా జయంతి. ఇవి బాగా అర్థం చేసుకోవాల్సిన విషయాలు. వారు గీతా జయంతిని వేరు చేసేస్తారు ఎందుకంటే శ్రీకృష్ణుడైతే చిన్న పిల్లవాడు, వారు జన్మిస్తూనే గీతను ఎలా వినిపిస్తారు. పిల్లలైన మీకే తండ్రి కూర్చుని రాజయోగం నేర్పిస్తున్నారు. క్షణములో జీవన్ముక్తి అని కూడా అంటూ ఉంటారు. బారిస్టర్ యొక్క స్కూలులో కూర్చుంటే బ్యారిస్టరీ చదవడము మొదలుపెడతారు, అక్కడ - నేను బ్యారిస్టర్ గా అవుతానని లక్ష్యము ఉద్దేశ్యము ఉంది. ఇకపోతే, అందులో ఉన్నత పదవిని పొందాలి, ఇది మళ్ళీ చదువుపై ఆధారపడి ఉంది. ఎవరైనా బాగా చదివితే ఉన్నత పదవిని పొందుతారు. చదవకపోతే పదవి కూడా తక్కువగా ఉంటుంది, అంతా చదువుపైన ఆధారపడి ఉంది. మీరు ఇక్కడకు మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు వచ్చారు. కానీ దేవతలలో కూడా నంబరువారు పదవులు ఉన్నాయి. కొందరు ఫస్ట్ క్లాస్, కొందరు సెకండు క్లాస్, కొందరు థర్డ్ క్లాస్. ఇవన్నీ గుప్తమైన విషయాలు. మనం మన రాజ్యాన్ని ఎలా స్థాపన చేస్తున్నాము అన్నది ఎవరి బుద్ధిలోకి రాదు. మహాభారత యుద్ధం కూడా జరగనున్నది. కానీ పాండవ సంప్రదాయము వారు పోట్లాడుకోరు. అసురులు మరియు కౌరవ సంప్రదాయము వారు పరస్పరంలో పోట్లాడుకొని గొడవపడి సమాప్తమైపోతారు. కావున ఇప్పుడు పిల్లలైన మీరు పురుషార్థం చేయాలి. బాబా సమయ ప్రతి సమయము డైరెక్షన్లు ఇస్తూ ఉంటారు అని అర్థం చేయించాలి కూడా. నిరాకార పరమపిత పరమాత్మ రాజయోగం ఎలా నేర్పిస్తారు? తప్పకుండా శరీరంలోకి వస్తారు. తండ్రి శ్రీమతాన్ని ఇస్తున్నారు - పిల్లలూ, మీరు స్మృతి యాత్రలో ఉండాలి, నన్ను స్మృతి చేయండి. ఇది యోగాగ్ని, దీనితో వికర్మలు వినాశనమవుతాయి. రోజు రోజుకు మీకు మంచి-మంచి పాయింట్లు లభిస్తూ ఉంటాయి. పతిత-పావనుడు అన్న పాయింటు కూడా మంచిది. పతిత-పావనుడైన తండ్రిని పిలుస్తారు కూడా, మళ్ళీ గంగలోకి వెళ్ళి స్నానాలు చేస్తారు. మీరు పెద్ద-పెద్ద అక్షరాలలో రాయవచ్చు కూడా, పతిత-పావనుడు అని పరమపిత పరమాత్మనే అంటారు. జ్ఞాన సాగరుడు కూడా వారే. మొత్తం ప్రపంచాన్ని పావనంగా చేస్తారు. ఇది మొత్తం ప్రపంచమంతటి ప్రశ్న కదా. ప్రపంచం పావనంగా ఎలా అవుతుంది? గంగా, యమున మొదలైన ఈ నదులైతే ఎప్పటి నుండో ఉన్నాయి. ఇప్పుడు కలియుగ సమయము, కావున కొంత గడబిడ జరుగుతుంది. సత్యయుగంలో మళ్ళీ అన్ని నదులు తమ స్థానానికి చేరుకుంటాయి. కానీ వీటి ద్వారా ఎవరూ పావనంగా అయితే అవ్వరు. చాలా స్పష్టంగా అర్థం చేయించాలి. కరపత్రాలను కూడా పంచాలి. అది కూడా వ్యక్తి-వ్యక్తిని చూసి ఇవ్వాలి. ముఖ్యమైన రెండు, మూడు పాయింట్లను తప్పకుండా అర్థం చేయించాలి. వాస్తవానికి ఈ సమయంలో అందరూ పతితులుగా, వికారీగా ఉన్నారు. అందరిదీ దిగే కళ. గురు నానక్ కూడా అన్నారు, మురికి పట్టిన వస్త్రాలను శుభ్రం చేస్తారు... భారత్ శ్రేష్ఠాచారిగా అయితే అవ్వాల్సిందే. వీరిని భ్రష్టాచారులు అని అంటారు, శ్రేష్ఠాచారులు కేవలం దేవతలు మాత్రమే. ఈ సమయంలో ఇంకెవ్వరూ అవ్వలేరు ఎందుకంటే ఇది మాయ యొక్క రాజ్యం కదా. అయితే, భక్తి యొక్క సుఖం లభిస్తుంది. ఇక్కడ రచన కూడా యోగబలము ద్వారా ఏమీ జరగదు, వికారాల ద్వారా జన్మించడము జరుగుతుంది. మొదట కొద్దిమందే ఉంటారు, తర్వాత వృద్ధి చెందడంతో పరస్పరంలో పోట్లాడుకుంటారు. ప్రతి ఒక్కరు మొదట సుఖాన్ని, తర్వాత దుఃఖాన్ని చూడాల్సి ఉంటుంది. ఇది మనుష్యులకు సంబంధించిన విషయము. సత్యయుగంలో మనుష్యులు సుఖీగా ఉంటారు, కనుక జంతువులు మొదలైనవి కూడా సుఖీగా ఉంటాయి. కావున తండ్రి అర్థం చేయిస్తారు, ఇలా-ఇలా రాయండి. త్రిమూర్తి శివ జయంతియే శ్రీమత్ భగవద్గీతా జయంతి. మళ్ళీ అర్థం చేయించాలి కూడా, ఎవరైతే అర్థం చేసుకుంటారో వారికి, ఈ విషయాలను ఇతరులకు కూడా అర్థం చేయించాలని మనసుకు అనిపిస్తుంది. అర్థం చేయించకుండా వృద్ధి ఎలా జరుగుతుంది. డ్రామానుసారంగా అర్థం చేసుకునే పాత్ర మరియు అర్థం చేయించే పాత్ర, ఎవరికి ఏది ఉంటుందో వారు తమ పాత్రను అభినయిస్తారు. భక్తి యొక్క పాత్ర కూడా రోజు రోజుకు తీవ్రమవుతూ ఉంటుంది. ఎప్పుడైతే ప్రపంచానికి నిప్పు అంటుకుంటుందో, అప్పుడు కళ్ళు తెరుచుకుంటాయి అని అంటూ ఉంటారు కూడా. పిల్లలైన మీరు శంఖధ్వని చేయాలి. రాత్రింబవళ్ళు ఎవరికైనా ఎలా అర్థం చేయించాలి అని చింతన నడవాలి. మొత్తం ప్రపంచానికి తండ్రి పరిచయం ఇవ్వడము, ఎంత పెద్ద కార్య వ్యవహారము. ప్రపంచం ఎంత పెద్దది. చాలా ధర్మాలు, చాలా ఖండాలు ఉన్నాయి. సత్యయుగంలో ఒక్క ధర్మమే ఉంటుంది, తర్వాత వృద్ధి జరుగుతుంది. ప్రజాపిత బ్రహ్మా ద్వారానే బ్రాహ్మణులు జన్మిస్తారని కూడా అర్థం చేసుకుంటారు. బ్రాహ్మణ వర్ణాన్ని కూడా చూపించరు, అలాగే జన్మనిచ్చేవారిని కూడా చూపించరు. కావున ఇది అర్థం చేయించాలి, కౌరవులను మరియు పాండవులను చూపిస్తారు. మీరు బ్రాహ్మణులు. ప్రజాపిత బ్రహ్మాకుమారులు, కుమారీలు ఉన్నప్పుడు మరి ప్రజాపిత తప్పకుండా కావాలి, వీరి ద్వారా

భిన్న-భిన్న వంశాలు జన్మిస్తాయి. దేవత, క్షత్రియ, వైశ్య, శూద్రులను చూపిస్తారు. ఇకపోతే, సంగమయుగీ బ్రాహ్మణులను మాయం చేసేసారు. త్రిమూర్తి బ్రహ్మ అని గాయనం కూడా చేస్తారు, కానీ త్రిమూర్తి బ్రహ్మకు అర్థము తెలియదు. వారికి ఇచ్చేవారు ఎవరు? నిరాకార తండ్రి బ్రహ్మ ముఖము ద్వారా కూర్చొని అర్థం చేయించారని మీరు అర్థం చేసుకున్నారు. బ్రహ్మ ముఖ కమలము ద్వారా పిల్లలు జన్మిస్తారు. ఎప్పుడైతే మీకు వినిపిస్తారో అప్పుడు బ్రహ్మ కూడా వింటారు. మీరు లేకపోతే శివబాబా ఏం చేస్తారు. ఒక్కరికే వినిపించడము జరగదు. శాస్త్రాలలో ఒక్క అర్జునుని పేరును రాసేసారు. కావున ఏ సమయంలో ఏ పాయింటు వెలువడుతుందో, ఆ సమయంలో అదే సేవలో నిమగ్నమవ్వాలి. మీకు ప్రతి విషయం చాలా స్పష్టం చేసి అర్థం చేయించడం జరుగుతుంది. కానీ యోగంలో ఉండాలి, పావనంగా అవ్వాలి - ఇదే శ్రమ. విషాన్ని విడిచిపెట్టడము ఎంత శ్రమతో కూడుకున్నది. విషం గురించే గొడవలు జరుగుతాయి. కావున పిల్లలు సేవలో ఈ అటెన్షన్ పెట్టాలి, చదువుకొని చదివించాలి. ఈ సేవలోనే కళ్యాణం ఉంది. చింత ఉండాలి. కొత్తవారు ఎవరైతే వస్తారో, వారి చేత ఫారమ్ నింపించేవారు చాలా చురుకైనవారై ఉండాలి. ఫారమ్ నింపించే సమయంలో ఇది కూడా అడగండి, మీరు సాధన చేస్తారా, ముక్తిధామానికి వెళ్ళాలనుకుంటున్నారు కదా. ముక్తిధామానికి యజమాని అయితే ఒక్క పరమపిత పరమాత్మ మాత్రమే, ఆ తండ్రే వచ్చి పావనంగా తయారుచేస్తారు. ఈ స్నానాలు మొదలైనవైతే భారత్ లోనే చేస్తారు, ఇతర ధర్మాలలో చేయరు. వారు మళ్ళీ తమ ధర్మ స్థాపకుల ఎదురుగా శిరస్సు వంచుతారు, పుష్పాలు అర్పిస్తారు, మహిమను పాడుతారు. పతిత-పావనుడు ఒక్క తండ్రే అన్నది వారికి తెలియనే తెలియదు. ఇప్పుడు క్రిస్టమస్ లో క్రైస్టు కోసం ఎంతగా జరుపుకుంటారు. అయినా గాడ్ ఫాదర్ నే స్మృతి చేస్తారు, ఓ గాడ్ ఫాదర్ అని అంటారు, వారిని పిలుస్తారు. వారికి (క్రిస్టియన్లకు) కూడా ఈ జ్ఞానం లభిస్తుంది. బాబా అయితే అంటూ ఉంటారు, చిత్రాలు తయారుచేసి విదేశాలకు కూడా పంపించాలి. అనంతమైన సృష్టి యొక్క కళ్యాణం కోసం బుద్ధి నడవాలి. బాబా యొక్క బుద్ధి నడుస్తూ ఉంటుంది. ఈ చిత్రాల పట్ల గౌరవం చాలా కొద్దిమందికే ఉంది. తండ్రి దివ్య దృష్టి ద్వారా వీటిని తయారుచేయించారు. ఎంత గౌరవం ఉండాలి, వీటి ద్వారా చాలా గొప్ప ఫస్ట్ క్లాస్ సేవ జరుగుతుంది. డ్రామానుసారంగా చిత్రాలు మొదలైనవాటిని తయారుచేసేవారు ఎవరో ఒకరు వెలువడుతారు. ముమ్ముందు ఎటువంటి తెలివైన పిల్లలు వెలువడతారంటే వారు సేవలో కొత్త-కొత్త ఆవిష్కరణలు చేస్తూ ఉంటారు, వారిని చూడగానే మనసు సంతోషపడిపోతుంది. ఇంగ్లీషు అయితే అన్ని వైపులా వ్యాపించి ఉంది, భాషలు ఎన్ని లెక్కలేనన్ని ఉన్నాయి. అన్ని దేశాలలో ఇంగ్లీష్ వారు తప్పకుండా ఉంటారు, అందుకే బాబా కూడా ఇంగ్లీష్ మరియు హిందీనే వాడుతారు. చివరికి అన్ని భాషలలోనూ వెలువడతాయి. ఎవరికైనా అర్థం చేయించడము చాలా సహజము. కానీ గమనించడం జరుగుతుంది - ఎవరి బుద్ధిలోనైనా కూర్చోకపోతే వారేమి పని చేస్తారు! ధనము ఉంది మరియు దానం చేయకపోతే వారిని పిసినారులు అని అంటారు. ఒక చెవి ద్వారా వింటారు, మరొకదాని నుండి విడిచిపెట్టేస్తారు. ప్రతి ఒక్కరికి తమ ఉన్నతి యొక్క ఆలోచన తప్పకుండా ఉండాలి. సాంగత్యపు రంగులోకి రాకూడదు. సేవలో బిజీగా ఉండాలి, లేదంటే చాలా భారీ నష్టం జరుగుతుంది. తమ ఉన్నతి కోసం తప్పకుండా ప్రయత్నించాలి. బాబా, నేను వెళ్ళి చాలామందిని నా సమానంగా తయారుచేసే సేవను చేస్తాను, ఇలాంటి-ఇలాంటి ఆలోచనలు రావాలి. వారిని సతోప్రధాన బుద్ధికలవారు అని అనడం జరుగుతుంది. తమోప్రధాన బుద్ధికలవారు స్వయం గురించి ఆలోచించరు, ఇతరుల గురించి ఆలోచించరు, వారిని తెలివిహీనులు అని అనడము జరుగుతుంది. సతోప్రధాన బుద్ధికలవారు తెలివైనవారు. లెక్కాచారాలు కూడా కొందరివి చాలా కఠినముగా ఉంటాయి. అర్థం చేసుకుంటూ కూడా చిక్కుకొని ఉంటారు. ఈ సమయంలోనైతే రాత్రింబవళ్ళు సేవలో నిమగ్నమై ఉండాలి. ఇందులో స్వయం యొక్క సంపాదనే ఉంది. తండ్రినైన నా నుండి పూర్తి వారసత్వం తీసుకోవాలి. లేదంటే కల్ప-కల్పము నష్టం జరుగుతుంది. మొదట తమ కళ్యాణం చేసుకున్నప్పుడే ఇతరులది కూడా చేయగలరు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞాన ధనాన్ని దానం చేయడంలో పిసినార్లుగా అవ్వకూడదు. మీ ఉన్నతి మరియు ఇతరుల ఉన్నతి కోసం యుక్తులు రచించాలి.

2. మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే చదువును చదవాలి మరియు చదివించాలి. సేవ మరియు చదువుపై పూర్తి అటెన్షన్ పెట్టాలి. కఠినమైన లెక్కాచారాలను యోగబలంతో సమాప్తం చేసుకోవాలి.

వరదానము:- స్మృతి మరియు సేవ ద్వారా తమ భాగ్య రేఖను శ్రేష్ఠాతి శ్రేష్ఠంగా తయారుచేసుకునే భాగ్యవాన్ భవ

బ్రాహ్మణుల జన్మ-పత్రికలో మూడు కాలాలు చాలా మంచివే. ఏదైతే జరిగిందో అది కూడా మంచిదే మరియు ఏదైతే జరుగుతూ ఉందో అది ఇంకా మంచిది మరియు ఏదైతే జరగనున్నదో అది చాలా-చాలా మంచిది. అందరి మస్తకంపై శ్రేష్ఠ భాగ్యము అనే రేఖ గీయబడి ఉంది, కేవలం స్మృతి మరియు సేవలో సదా బిజీగా ఉండండి. శరీరంలో శ్వాస ఎంత సహజంగా ఉంటుందో, ఈ రెండు అంత సహజంగా ఉండాలి. భాగ్య విధాత తండ్రి స్మృతి మరియు సేవ యొక్క ఎటువంటి విధిని ఇచ్చారంటే, దానితో ఎవరికి ఎంత కావాలనుకుంటే అంతగా తమ శ్రేష్ఠ భాగ్యాన్ని తయారుచేసుకోగలరు.

స్లోగన్:- సంతుష్టత అనే సీట్ పై కూర్చుని పరిస్థితుల యొక్క ఆటను చూడడమే సంతుష్టమణిగా అవ్వడము.